జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 10 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3


# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

*భద్రాచలం, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):*
భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# పరీక్షలు అంటే.. ఆందోళన వద్దు...

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి*
విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.ఆదివారం కొత్తగూడెంలోని అంబేద్కర్ భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల కు ప్రశాంతంగా చదువుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా సిద్ధపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న 40 రోజుల సమయం మంచి సమయమని సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నపత్రాలు విశ్లేషించుకోవాలని, పాఠ్యాంశాలు మరొకసారి పునఃశ్చరణ చేసుకోవాలని, అయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిని ఇ.ఇందిర, విషయ నిపుణులు మీరా హుస్సేన్, బిఎస్ఎన్ రెడ్డి, మోహన్ రావు, సైదులు, సైకాలజీ నిపుణులు వెంకటేశ్వర బాబు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



# అక్రమంగా జామాయిల్ తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

## అర్ధరాత్రి కాపుకాసి పట్టుకున్న ఫారెస్ట్ సిబ్బంది

*జూలూరుపాడు, పిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)*
గంగుల నాచారం అటవీ ప్రాంతంలో ఉన్న సామాయిల్ తోటలో అక్రమంగా జామాయిల్ కర్రలను నరికి తీసుకువెళుతున్నారనే సమాచారంతో జూలూరుపాడు ఫారెస్ట్ సిబ్బంది అర్ధరాత్రి సమయంలో కాపు కాసి అక్రమంగా ట్రాక్టర్లో తీసుకు వెళుతున్న జామాయిల్ కర్రల ట్రాక్టర్ను జూలూరుపాడు అటవీ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. అయితే గత కొంతకాలంగా అక్రమంగా కలప ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారనే మాటలు వినిపిస్తున్న వేళ అటవీ సిబ్బంది పక్క సమాచారంతో జామాయిల్ కర్రల ట్రాక్టర్లు పట్టుకున్నారు. అయితే ఈ ట్రాక్టర్ సూరారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిగా గుర్తించామని జామాయిల్ కర్రల విలువ అంచనా వేయాల్సి ఉందని ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు మీడియాకు వివరాలను వెల్లడించారు.

# మనస్థాపనతో యువకుడి ఆత్మహత్య


*అశ్వారావుపేట, ఫిబ్రవరి 09, ప్రజాజ్యోతి:*
బుల్లెట్ అడిగితే కొనివ్వలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఫైర్ కాలనీకి చెందిన చీకటి స్వామి గత కొంతకాలంగా తనకు బుల్లెట్ కావాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నాడు. క్రమంలో ఆదివారం ఉదయం ఫైర్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న తల్లి వద్దకు టిఫిన్ చేసేందుకు డబ్బులు ఇవ్వమని అడిగాడు ఆమె డబ్బులు ఇంటివద్ద ఉన్నాయని రాగానే ఇస్తానని చెప్పడంతో మనస్తాపం చెందిన యువకుడు ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి కొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాయాతిరాజు తెలిపారు.



# మైనర్ బాలిక ఆత్మహత్య

*భద్రాచలం, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి ):*
తల్లి మందలించిందని మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని మెడికల్ కాలనీలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం మెడికల్ కాలనీకి చెందిన మైనర్ బాలిక సరిగ్గా చదవకపోవడంతో తల్లి మందలించింది. మనస్థాపానికి గురైన ఆ మైనర్ బాలిక ఇంట్లో తల్లిదండ్రులు నిద్రిస్తుండగా తెల్లవారుజామున ఇంటి దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు చేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీతాల కోసం... ఎదురుచూపులు



## ఈ – కంప్యూటర్ ఆపరేటర్ల ఆవేదన

*జూలూరుపాడు, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)*
మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి గత నాలుగు నెలల నుండి జీతాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఇంటి అద్దెలు నిత్యావసర వస్తువులు కరెంటు బిల్లులు స్కూల్ ఫీజులు చెల్లించలేని

మిగతా 2 లో... ▸

## జీతాల కోసం ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి...)

పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీల్లో ఉన్న ప్రతి పనిని కంప్యూటర్ దాన్లో పొందుపరిచి ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి చేరవేస్తూ ఉంటారు అదేవిధంగా ప్రభుత్వం ఇటీవల ( నిర్వహించిన కొన్ని సర్వేల డేటాను సైతం కంప్యూటర్లలో పొందుపరిచేందుకు ఈ ఆపరేటర్లు కీలక బాధ్యత వహించారు అలాంటి కీలక బాధ్యతలు వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణభారంగా మారిందని వేరే ఉద్యోగం చూసుకోలేక ఉన్న ఉద్యోగం మానీవేయలేక పోతున్నామని. అర్ధరాత్రి సమయాల వరకు ఆన్లైన్ వర్కులు నిర్వహిస్తూ కుటుంబాలకు సైతం దూరంగా ఉంటున్నామనిఆవేద వ్యక్తం చేస్తున్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### కూనంనేని మంగాయమ్మ చిత్రపటానికి పూలమాలలు



**జూలూరుపాడు, పిబ్రవరి 9(ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండలంలోని వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన సబ్బతి విష్ణుమూర్తి (పోలీస్ అధికారి) పాత్రికేయులు సబ్బతి శివమూర్తి అమ్మ గారు( సబ్బతి మంగాయమ్మ) గారి దశదిన కార్యక్రమం ఆదివారం వెంగ న్నపాలెంలో జరిగింది ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే పూనమ్నేని సాంబశివరావు హాజరై మంగాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు వారి వెంట సిపిఐ నాయకులు, యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాలలు త్వరలో కృతజ్ఞత బహుమతి ఇస్తారు

### సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా sc వర్గీకరణ

### మాల జన సమితి ఆధ్వర్యంలో భారీనిరసన



**అశ్వాపురం, ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ మాట్లాడుతూ SC వర్గీకరణ ఏక పక్షంగా జరిగింది. పార్లమెంటు ద్వారా జరిగే వర్గీకరణ అసెంబ్లీ ద్వారా చేయటం ఒక కుట్ర 2011 జనాభా లెక్కల ప్రకారం చేయటం వల్ల ఏం శాస్త్రీయత ఉంటుంది.మాలలు రోడ్డుమీదికి రాండి అడుగడుగున నిలదీయండి. ఎక్కువకాలం ఈ వర్గీకరణ ప్రక్రియ నిలవదు.సుప్రీంకోర్టుకు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ. మాలలు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో గడపగడపకు వెళ్తాం.ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన SC వర్గీకరణ అంశం పూర్తిగా శాస్త్రీయతమైనది అని సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేపట్టటాన్ని మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ విమర్శించారు.. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన మాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని వాపోయారు పూర్తిగా మద్దతిచ్చిన బిజెపి ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఎందుకు వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు.దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు. చెట్టి మల్లేష్. జూపల్లి ధ్రువ కుమార్. మేకల సామ్యేలు. దొడ్డ వెంకటేశ్. బర్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఉప తపాలా కార్యాలయంలో చోరీకి యత్నం

**టేకులపల్లి,ఫిబ్రవరి09, ప్రజాజ్యోతి :**

టేకులపల్లి ఉప తపాలా కార్యాలయంలో చోరీ యత్నం జరిగినట్టు ఉప తపాలా అధికారి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం టేకులపల్లి ఉప తపాలా అధికారి తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి కార్యాలయం తలుపులు, తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు కార్యాలయం మొత్తం వెతికారని లోపల ఎలాంటి వస్తువులు చోరీకి గురి కాలేదని పోస్ట్ మాస్టర్ తెలిపారు. ఈ ఘటనపై టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఉప తపాలా అధికారి



ప్రసాద్ రెడ్డి తెలిపారు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగల కొట్టి లోనకి వెళ్లి డబ్బు లు ఉన్నాయా అని వెతకగా డబ్బులు దొరకపోయేసరికి కంప్యూటర్ కి సంబంధించిన మానిటర్, బార్కోడ్ స్కానర్ను డామేజ్ చేశారని పోస్టుమాస్టర్ ప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టే



కులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

## మిర్చికి క్వింటాకు 25వేల రూపాయలు ఇవ్వాలి

### పివైఎల్ మండల కార్యదర్శి క్రాంతి కుమార్ డిమాండ్

**టేకులపల్లి, ఫిబ్రవరి 09, ప్రజా జ్యోతి :**



మండలంలోని మిర్చి సాగు చేస్తున్న రైతుల్ని ఆదుకొని మిర్చికి క్వింటాకు 25వేల రూపాయలను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పివైఎల్ మండల కార్యదర్శి బానోత్ క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపల్లి మండల పివైఎల్ మండల నాయకులు బానోత్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పివైఎల్ మండల కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లా డుతూ మిర్చి రైతులు చిన్నపిల్లల సాగినట్టు పెంచి పెద్ద చేసి మంచి ఎదుగుదల లో పై మందులు కొట్టడానికి అధికంగా అప్పులు చేసి పంటను పెంచిన రైతుకు తీరా పంట చేతికొచ్చాక ఇచ్చికొనే బయ్యార్లు రైతు యొక్క వెన్నుపూస తిరగదీస్తున్నారు అని వారు ఆరోపించారు. రైతులకు అన్యాయం చేయకుండా మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయల మద్దతు ధరను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.కోటేశ్వరరావు,సుశాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ గా భూక్యా వెంకటేష్ నియామకం

**టేకులపల్లి, ఫిబ్రవరి09, ప్రజాజ్యోతి:**



ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ , నిజామాబాద్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం రామగుండం నియోజ క వ ర్గం ఇంచార్జిగా భూక్య వెంకటే ష్ నియమించారు. కాంగ్రెస్ పా ర్టీ తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రామగుం డం నియోజకవర్గం లో యువత ను చైతన్యం చేసి పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసి మంచి గుర్తింపు పొందుతాను ఆయన ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి కి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకటేష్ ధన్యవాదములు తెలియజేశారు.

## సంత్ శ్రీ సేవాలాల్ జయంతి రాష్ట్ర వ్యాప్తంగాసెలవుదినంగా ప్రకటించాలి

**టేకులపల్లి, ఫిబ్రవరి 09,ప్రజాజ్యోతి :**



గిరిజన సంస్కృతి రాష్ట్రం లో 40 లక్షలకు పైన జనాభా ఉన్న గిరిజన బంజారా (లంబాడీల)లా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఫిబ్రవరి 15 వతేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీల (బంజారా) ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర నాయకులు మూడ్ అనిల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతికి అధికారిక సెలవుతో పాటు, జయంతి రోజు ప్రతీ బంజారా ఆడపడుచుకు లంబాడీల అద్దాల వేషధారణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఇంటికీ అందించాలని జయంతి కోసం 10 కోట్ల రూపాయల బడ్జెట్ నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జయంతికి బడ్జెట్ పెంపు అధికారం గా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని మెయిన్ రోడ్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుకున్న 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం గెట్ టూ గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న సమయంలో జరిగిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరం కలిసి గెట్ టూ గెదర్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలీమ్, జ్యోతి, కళ్యాణి, రూప, పూజ, మనిషా, మణిమాల, అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# శారీరక మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయి

## మాజీ ఎంపీపీ:మంజు భార్గవి

**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి9 ప్రజాజ్యోతి**

మండల పరిధి మర్కోడు పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆదివారం మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు యువతలో స్నేహభావాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఈ క్రీడలు సహకరిస్తాయని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందరు కూడా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ 3వ వార్డ్ మెంబర్ వగలబోయిన సతీష్ కమిటీ సభ్యులు శేఖర్ నగేష్ వినయ్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు



# సిఎస్ఐ చర్చిలో దశమ ఫలాల వేడుకలు

## భక్తులకు బోధిస్తున్న పాస్టర్ సీనం రాజు

**ఆళ్లపల్లి. ఫిబ్రవరి9. ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలోని దక్షిణ ఇండియా సంఘం (సిఎస్ఐ) చర్చిలో ఆదివారం దశమ ఫలాల కోతకాలపు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, పాస్టర్ గుజ్జర్లపూడి జయమని ఏసుపాదం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణం సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ సీనం రాజు పాల్గొని క్రైస్తవ భక్తులకు బోధించారు. ఏసుప్రభువు లేఖన భాగంలో తెలిపినట్లుగా 06 రోజులుగా శ్రమించి, ఏడవ రోజున పవిత్ర ఆదివారం విశ్రాంతి దినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అదే క్రమంలో ప్రజలు పండించిన పంటల్లోని తొలిచూలు పంటలను ప్రథమంగా దేవుడి సన్నిధిలో సమర్పించడం క్రైస్తవ భక్తులకు 2వేల సంవత్సరం క్రితం నుండి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమన్నారు. ప్రతి క్రైస్తవ భక్తుడు విశ్వాసులు దేవుడు పట్ల విశ్వాసంతో ప్రార్థనలను జరుపుకోవడంతో ఆధ్యాత్మికంగా ఇరుగు.పొరుగు వారితో. సహోదరి ప్రేమతో, వారు సత్ప్రవర్తనతో వ్యవహరిస్తారని తెలిపారు. ఏసు క్రీస్తు చూపిన మోక్షమార్గం బోధనలను క్రైస్తవులకు బోధించారు. శాంతియుతంగా ప్రార్థనలను పూజలను నిర్వహించుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ క్రీస్తును అనుసరిస్తూ ఆయన చూపిన ఉపదేశాలను ఆస్వాదించుకొని భవిష్య తరాలకు పిల్లలకు మంచి సువార్తను అందించేందుకు ప్రవక్తలు పాస్టర్లు దైవజనులు దేవుని సేవకులు పలు రకాల శుభోదయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ మమతా, కౌన్సిలర్ నిట్ట చిరంజీవి, మహిళ మైత్రి సెక్రటరీ సునీత, సంఘ పెద్ద కరకపల్లి చంటి, దాసు, ప్రసాద్ స్వామిదాస్, శేఖర్, సుధాకర్, ప్రవీణ్, బాబు, రత్తయ్య, కమలాకర్, జ్ఞానానందం, కాచనపల్లి పాస్టర్ ప్రభాకర్, విజ్జమ్మ, మణెమ్మ, సంతోషం, సునీత, కౌశల్య, పరమ సంగీత, బాయమ్మ, ప్రమీల, ద్వారక, మమత, రాజమణి, శిరీష, రోజా, గిరీష, మేరీ, కల్పన, మెరుగు భాగ్యమ్మ, సాయమ్మ, స్వప్న, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రామయ్య నిత్య కల్యాణం



**భద్రాచలం, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# 25 లీటర్ల మద్యం స్వాధీనం



**భద్రాచలం. ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం భద్రాచలం వద్ద రూట్ వాచ్ , వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చింతూరు నుంచి సారపాకకు అక్రమంగా తరలిస్తున్న ఐడీ మద్యం కేసును గుర్తించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వెంకటాపురానికి చెందిన మడకం సోమయ్య, ముచ్చుకి రామయ్యలను అదుపులోకి తీసుకుని 25 లీటర్ల ఐడీ మద్యంతో పాటు రెండు ద్విచక్రవాహనాలు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ.లక్ష ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో ఈఐ రమేష్, హెచ్సీ బాలు, ఈసీలు సుధీర్, విజయ్, ఉపేందర్లు ఉన్నారు. పట్టుబడిన ఐడీ మద్యంను విచారణ నిమిత్తం భద్రాచలం యస్ హెచ్ ఓకు అప్పగించారు.